క్లుప్తంగా

విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా లక్ష్మయ్య



తిరుమలగిరి : సూర్యాపేట జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన కందుకూరి లక్ష్మయ్య గురువారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కల్యాణ మండప ప్రారంభోత్సవం



మాట్లాడుతున్న పున్న జగన్నాథం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో నిర్మించిన లక్ష్మి రాఘవరావు కల్యాణ మండప ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని కల్యాణ మండప నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు. మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డిలచే శుక్రవారం ప్రారంభోత్సవం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో నిర్మాణ కమిటీ సభ్యులు పున్న జగన్నాథం, సుతారపు కిష్టయ్య, కె.సత్తిరెడ్డి, సుతారపు సోమశేఖర్, దాసరి సోమయ్య, కె.సత్తయ్య, పిచ్చయ్య, జలంధర్, నర్సింగ కృష్ణమూర్తి, బింగి కృష్ణమూర్తి, శిగ నసీర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి గ్రంథాలయ చైర్మన్‌గా సురేందర్



తిరుమలగిరి : తిరుమలగిరి మండల గ్రంథాలయ చైర్మన్‌గా 6వ వార్డుకు చెందిన మోడెపు సురేందర్ గురువారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రంథాలయ చైర్మన్‌గా తనను నియమించినందుకు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు



సన్మానం పొందిన రిటైర్డు ఉద్యోగులు

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు డి.శ్యామ్‌సుందర్ రెడ్డి అధ్యక్షతన గురువారం 12 మంది రిటైర్డు ఉద్యోగులకు సాముహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు సుదర్శనరెడ్డి, కార్యదర్శి రాంబాబు, హామీద్‌ఖాన్, లక్ష్మీకాంతరెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాస్టరేట్ యూత్ లెవల్ సమావేశం

నాగారం : ఫణిగిరి సీఎస్‌ఐ చర్చిలో గురువారం పాస్టరేట్ యూత్ లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ డి.పురుషోత్తం మాట్లాడారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి జి.రత్నాకర్, కడారి సోమయ్య, చింతపల్లి విజయ్, జక్కుల రాజు, ముదిగొండ లాజర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సు కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : దేశంలో పెరుగుతున్న మతోన్మాదం, ప్రజల హక్కులను కాలరాస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సెక్యులర్ రైటర్స్ ఫోరం రచయితలు, ప్రజాస్వామికవాదుల నేతృత్వంలో అక్టోబర్ 1న నల్లగొండలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సెక్యులర్ రైటర్స్ ఫోరం బాధ్యుడు చిన్నయ్య తెలిపారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను గురువారం పట్టణంలో ఆవిష్కరించారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, ఆర్.లింగయ్య, నాగరాజు, సుదర్శన్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ సరఫరా నిలిచిపోయి 200 కోళ్లు మృతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల గ్రామ శివారులో గురువారం సాంకేతిక సమస్యతో మూడు గంటల పాటు కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన నల్లు మహేందర్‌రెడ్డి కోళ్ల ఫారంలో సుమారు 200 కోళ్లు మృత్యువాత పడ్డాయి. కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో కోళ్ల ఫారంలోని ఫ్యాన్లు తిరగక కోళ్లు మృతిచెందాయని, దీంతో సుమారు రూ.30వేల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



దురాజ్‌పల్లి : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లి : తిమ్మాపురంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో కేక్ కట్ చేస్తున్న భగత్ యూత్ సభ్యులు

దురాజ్‌పల్లి : భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని అఖిల భారత యువజన సమైక్య పట్టణ అధ్యక్ష, కోశాధికారులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. దేశంలో రోజురోజుకూ మతోన్మాదం పెరుగుతోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై యువత సమరశీల పోరాటాలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, వాడపల్లి గోపి, పెంద్ర నవీన్, ఉపేందర్, వెంకన్న రమణాచారి, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామంలో గురువారం భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్, హైకోర్టు న్యాయవాది దందోలు తిరుపతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బుడిగె మల్లేష్‌యాదవ్, బీసీపీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, రింగు దయాకర్‌మౌర్య, దాసరి శ్రీనివాస్, బీఎస్పీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్, శోభ, భగత్‌సింగ్ యూత్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నూతనకల్ : భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భగత్ యూత్ అధ్యక్షుడు అనంతుల మహేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్‌లో భగత్ సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భగత్ యూత్ గౌరవ అధ్యక్షుడు శీలం మధు, కొంగల నరేష్, చిర్ర మహేష్, గుండా శరత్, స్వామి, అనంతుల వెంకటేష్ పాల్గొన్నారు.

నెరవేరనున్న ప్రజల ఆకాంక్ష

- తుంగతుర్తిలో 100 పడకల ఆస్పత్రి పనులకు నేడు శంకుస్థాపన
- ఆరు మండలాల ప్రజలకు అందనున్న మెరుగైన వైద్యసేవలు



తుంగతుర్తిలోని ప్రభుత్వ ఆస్పత్రి

తుంగతుర్తి : తుంగతుర్తిలో 100 పకడల ఆస్పత్రి ఏర్పాటుకు ముహూర్తం ఖరారైంది. మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు శుక్రవారం తుంగతుర్తిలో రూ.45కోట్లతో చేపట్టే ఆస్పత్రి పనులను ప్రారంభించనున్నారు.

నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం..

మూడు దశాబ్దాలుగా మెరుగైన వైద్యం అందుబాటులో లేక ప్రజలు సూర్యాపేట, ఖమ్మం, హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు. నియోజకవర్గంలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కిషోర్ 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు మంత్రి హరీశ్‌రావుతో పలుమార్లు చర్చించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో సైతం వెల్లడించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.45కోట్ల నిధులతో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు నిర్ణయించింది. వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుతో నూతనకల్, మద్దిరాల, నాగారం, తిరుమలగిరి, అర్వపల్లి మండలాల్లో ఉన్న పేద ప్రజలకు వైద్య సదుపాయం మరింత అందుబాటులోకి రానుంది.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నాం. బీఆర్ఎస్ పాలనలో తొమ్మిదేళ్లలో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాం. తుంగతుర్తిలో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది.

- గాదరి కిషోర్‌కుమార్, ఎమ్మెల్యే

పథకాల్లో అవినీతిపై నిరసన తెలుపుతాం



మాట్లాడుతున్న మల్లేపాక సాయిబాబు

తుంగతుర్తి : తుంగతుర్తిలో శుక్రవారం మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి సభ ఉన్నందున తుంగతుర్తి నియోజకవర్గంలో పథకాల అమలులో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వెలుగుపల్లిలోని రుద్రమ్మ చెరువు, వెంపటిలోని పెద్ద చెరువులను రిజర్వాయర్ చేస్తామని హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. తుంగతుర్తిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, తుంగతుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి, మోత్కూర్‌లను రెవెన్యూ డివిజన్‌లు చేయాలని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఆయనతో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, కత్తుల నరేష్, లింగయ్య, వెంకన్న, రమేష్, శ్రీను, సైదులు, నాగరాజు, సాయి క్రిష్ణ, నవీన్ తదితరులు ఉన్నారు.

రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి



దురాజ్‌పల్లి : జీపు జాతాను ప్రారంభిస్తున్న లక్ష్మి

దురాజ్‌పల్లి : రానున్న ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలయ్యేలా చూడాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని గురువారం జిల్లా కేంద్రంలో చేపట్టిన జీపుజాతాను ఆమె ప్రారంభించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు జూలకంటి విజయలక్ష్మి, అండం నారాయణమ్మ, కోట స్రృజన, గోలి భాగ్యమ్మ, పిట్టల రాణి, గంగపురి శశిరేఖ, కొప్పుల రజిత పాల్గొన్నారు.

అర్వపల్లి : మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన ఐద్వా ప్రచార జాతా గురువారం జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చేరింది. ఈ సందర్భంగా గ్రామంలో మహిళల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎల్గూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి ఎం. సైదమ్మ, చెరుకు ఏకలక్ష్మి, నారాయణమ్మ, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీను, వజ్జె ఆదెమ్మ, కృష్ణయ్య, రాములు, సైదులు, విజయ్‌కుమార్, వెంకన్న, లక్ష్మమ్మ, శిగ వెంకన్న, మచ్చ నర్సయ్య, కళమ్మ, మంగమ్మ, వజ్జె సాయి పాల్గొన్నారు.

నూతనకల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కోరారు. ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపు జాతా గురువారం చిల్పకుంట్ల గ్రామానికి చేరుకున్న సందర్భంగా ఆమె మాట్లాడారు. అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మెకనబోయిన సైదమ్మ, మద్దెల జ్యోతి, జూలకంటి విజయలక్ష్మి, చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత, నాయకులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట మహాధర్నా



అర్వపల్లి : మాట్లాడుతున్న వజ్జె వినయ్‌యాదవ్



నాగారంలో మాట్లాడుతున్న కడెం లింగయ్య

అర్వపల్లి : గొర్రెల పంపిణీ పథకంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, దళారుల ప్రమేయం ఉండకుండా ప్రభుత్వం నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వజ్జె వినయ్‌యాదవ్ తెలిపారు. మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం రామన్నగూడెంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వమే వాటాధనాన్ని చెల్లించి డీడీలను తిరిగి గొల్లకురుమలకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వజ్జె వెంకన్న, మర్యాద వీరయ్య, బి.లింగయ్య, సుజాత, వెంకమ్మ, నాగమ్మ, లక్ష్మమ్మ, ఐలమ్మ, గంగమ్మ, జయమ్మ, లక్ష్మమ్మ, రేణుక పాల్గొన్నారు.

నాగారం : రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని శుక్రవారం జీఎంపీఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గొల్ల, కురుమలు డీడీలు తీసి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ రెండో విడత గొర్రెలను పంపిణీ చేయకపోవడం శోచనీయమన్నారు. సూర్యాపేటలోని కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకు గొల్ల, కురుమలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు బట్టు కొమురెల్లి, కన్నెబోయిన అనిల్‌యాదవ్, కన్నెబోయిన అవిలయ్య, మల్లేష్, గణేష్, నరేష్, శంకర్, కొమరమల్లు, రవి, కృష్ణ, వీరయ్య, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కులమతాల నిర్మూలనకు పోరాడుదాం



మాట్లాడుతున్న శివకుమార్

దురాజ్‌పల్లి : మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ స్ఫూర్తితో కుల మతాలను నిర్మూలించి, సమ సమాజ స్థాపనకు పోరాడుదామని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. నేడు దేశంలో మోదీ ఫాసిస్టు విధానాలతో కులమత విద్వేషాలు పెంచుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, జిల్లా నాయకులు నాగన్న, లక్ష్మణ్, పీవైఎల్ నాయకులు పరశురాం, సుధాకర్, ప్రగతిశీల ఆటో యూనియన్ నాయకులు, వీరబాబు పాల్గొన్నారు.

వట్టె జానయ్య జన్మదిన వేడుకలు



స్నేహ నిలయంలో జానయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వట్టె రేణుక, తదితరులు

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్‌లో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వట్టె రేణుకజానయ్య యాదవ్ కేక్ కట్ చేశారు. స్నేహనిలయం, ఏరియా ఆస్పత్రి, అపూర్వ బధిరుల పాఠశాల, మానసిక వికలాంగుల ఆశ్రమం, ఆలేటి, వివేకా వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా ప్రజల గుండెల్లో ఉండే అభిమానాన్ని ఎవరు తొలగించలేరని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వట్టె జానయ్యయాదవ్ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుడి నిమజ్జన వేడుకలు



తిరుమలగిరి : వెలిశాలలో వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్న యువకులు



తిరుమలగిరిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఇమ్మడి సోమనర్సయ్య, తదితరులు



మద్దిరాల : కుక్కడంలో నిమజ్జన వేడుకల్లో పాల్గొని కోలాటం వేస్తున్న మహిళలు

తిరుమలగిరి : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయకుడి విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, తునికిపాటి రాంబాబు, సామ ఆంజనేయులు, ఉపేందర్, లక్ష్మణ్, చంద్రశేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణేశుడి శోభాయాత్ర

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలో గణేశ్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి శోభాయాత్రను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాణి శ్రీనివాస్‌గౌడ్, చైర్మన్లు మంగమ్మ, చల్లా వేణుధర్‌రెడ్డి, కందుల దశరథరామారావు, కె.కరుణాకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని వివిధ గ్రామాల్లో గణేశుడి శోభయాత్రను గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలను ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో గణేశుడి నిమజ్జన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కుక్కడంలో వినాయకుడి లడ్డూను వేలంలో చామకూరి లింగయ్య-రమణ దంపతులు రూ.15వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల కాశీం, జలగం అచ్చయ్య, బొమ్మెర వెంకన్న, లింగయ్య, జలగం యాకస్వామి, శిలివేరు చిరంజీవి పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో గణనాథులకు గురువారం శోభాయాత్ర నిర్వహించారు. విగ్రహాలను గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.



నాగారం : వర్ధమానుకోటలో..



అర్వపల్లి : గణేశుడి శోభాయాత్రలో పాల్గొన్న వైస్ ఎంపీపీ, తదితరులు



నూతనకల్‌లో శోభాయాత్ర..

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, మహిళలు

పెన్‌పహాడ్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వంట బిల్లులు ఆరు నెలలు గడుస్తున్నా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వారికి కనీస వేతనం ఇవ్వాలని కోరారు. సీఎం కేసీఆర్ రూ. 3వేలు ఇస్తానని వాగ్దానం చేసినప్పటికీ నేటికీ అమలుకాలేదని తెలిపారు. వంటకు అవసరమైన గ్యాస్‌ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని.. వారికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అమ్మని, వెంకటమ్మ, ధనలక్ష్మి, సరస్వతి, శ్రావణి, మానస, గోవిందమ్మ, సైదమ్మ, సాలమ్మ, రోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, జగదీష్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం



పెన్‌పహాడ్ : కేసీఆర్, జగదీష్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాలనీవాసులు



మద్దిరాలలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దోసపహాడ్ ఆవాసం జీజేఆర్ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల ఫ్లెక్సీకి కాలనీవాసులు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కడమంచి నాగయ్య, పర్వతం నాగరాజు, నాగయ్య, అంజయ్య, సుధాకర్, ముకుంద, లక్ష్మయ్య, వెంకన్న, లచ్చమ్మ, రాములమ్మ, శ్రీను, వెంకటమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మద్దిరాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.43 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గుడ్ల వెంకన్న, కన్న వీరన్న, తీగల వెంకన్న, ఆకుల ఉప్పలయ్యగౌడ్, వడ్డాణం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోడూరు గ్రామంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు వీధులు, మురుగు కాలువలను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గుయ్యాని బాబు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి

టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలి

సూర్యాపేటటౌన్: 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చి, పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని ఎన్‌సీటీఈ 2010లో ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ ఉత్తర్వులను అనుసరిస్తూ 23, 8, 2010 నుంచి ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని, ఇంతకు ముందు నియామకమైన వారికి టెట్‌నుంచి మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. తాజాగా హై కోర్టు తీర్పు ప్రకారం ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే క్రమంలో టెట్‌ను వర్తింపజేయాలంటే 2010 తర్వాత నియామకమైన వారికి అర్హత మేరకు పదోన్నతి కల్పించాలని తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

సూర్యాపేట రూరల్ : ఇంటి ముందు నిలిపిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ ఘటన సూర్యాపేట పట్టణంలోని జనగామ క్రాస్ రోడ్డులో గల వజ్రా టౌన్‌షిప్ వెనుక జర్నలిస్ట్ కాలనీలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జర్నలిస్ట్ కాలనీకి చెందిన వజ్జె వీరయ్య తన ద్విచక్ర వాహనాన్ని (టీఎస్ 29 ఆర్ 1179) గురువారం మధ్యాహ్నం ఇంటి ముందు నిలిపి బయటకు వెళ్లాడు. సుమారు 2గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి ముందు ఉన్న ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారు. వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిరాం తెలిపారు.

హైవేపై స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం స్టేజీ వద్ద సూర్యాపేట-జనగామ 365బీ హైవేపై స్థానికులు విరాళాలు వేసుకొని స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ హైవేపై రోడ్డు ప్రమాదాలు, చోరీల నివారణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నట్లు ప్రజలు తెలిపారు. హైవేపై నాలుగు చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. త్వరలో గ్రామంలో కూడా సీసీ కెమెరాల ఏర్పాటు జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. అయితే స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు గురువారం వినియోగంలోకి వచ్చాయి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్న గ్రామస్తులను ఎస్ఐ బి. అంజిరెడ్డి అభినందించారు. అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బిక్కి బుచ్చయ్యగౌడ్

మద్దిరాల : అక్టోబర్ 4న జిల్లా కేంద్రంలో జరిగే గౌడ జన హక్కుల పోరాట సమితి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్‌గౌడ్, చౌగాని వెంకటేశ్వర్లు, తాడూరి సైదులుగౌడ్, సున్నపు జలేందర్, చామకూరి నాగరాజు, చిత్తలూరి సతీష్, చామకూరి మల్లయ్య, చామకూరి సోమయ్య, వీరయ్య, నారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.